ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలి: ఎమ్మెల్యే

ఇందిరానగర్ కమ్యూనిటీ హాల్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, డిసెంబర్ 28: ప్రజల ఆరోగ్యం కోసం ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సూచించారు. శనివారం అల్వాల్ డివిజన్ ఇందిరానగర్ కమ్యూనిటీహాల్‌లో 'స్వచ్ఛ హైదరాబాద్ జీరో వెస్ట్ బై 2027'నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ ప్రజలు బట్ట సంచులను ఉపయోగించాలని అన్నారు. ప్లాస్టిక్ కవర్లు ఓపెన్ నాలాలు, డ్రైనేజీలలోచేరి మురుగు నీరు ప్రవహించడానికిఅడ్డుపడుతున్నాయని అన్నారు. మురుగు నీరు ప్రవహించలేక రోడ్లపైన పారడంతో ప్రజల ఆరోగ్యంపై ప్రభావం పడుతుందని అన్నారు. పేపర్ కవర్లు, బట్ట బ్యాగులను ఉపయోగించడం అలవాటు చేసుకోవాలని సూచించారు. కాలనీలు, కాలేజీలు, స్కూళ్లల్లో ప్లాస్టిక్ వాడకంవల్ల వచ్చే ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరానగర్ కాలనీ అధ్యక్షుడు లక్ష్మణ్‌రావు, అరుణ్‌కుమార్, పెద్ది రమేష్, బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్



చెక్కులను లబ్ధిదారులకు అందజేస్తున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

శామీర్‌పేట, డిసెంబర్ 28: ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరం అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. మూడుచింతలపల్లి మండలం జగ్గంగూడకు చెందిన నర్సింహ,యాదగిరిలు వైద్య చికిత్సకు ఆర్థిక సాయం కోసం సీఎం సహాయనిధికి దరఖాస్తులు చేసుకున్నారు. వారికి మంజూరైన ర్యాకల నర్సింహకు రూ.60 వేలు, బుద్ది యాదగిరికి రూ.51 వేలు చెక్కులను శనివారం క్యాంపు కార్యాలయంలో మల్లారెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు హరిమోహన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అనిల్‌రెడ్డి, సుధాకర్, వెంకట్‌రెడ్డి, మహేశ్, వెంకటేశ్, యాదగిరి, సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్: మేడ్చల్ మున్సిపాలిటీ 16వ వార్డుకు చెందిన వినయ్‌రెడ్డికి సీఎం సహాయ నిధి నుంచి రూ.60వేలు మంజూరయ్యాయి. ఇందుకు సంబంధించిన చెక్కును శనివారం ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి లబ్ధిదారుడు వినయ్ రెడ్డి తండ్రి వెంకట్ రెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత నాగరాజు ముదిరాజ్ పాల్గొన్నారు.

కార్మిక నాయకుడికి ఎమ్మెల్యే బండారి పరామర్శ

మారుతీరావును పరామర్శిస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

కాప్రా, డిసెంబర్ 28: అనారోగ్యంతో ఇటీవల ఓ ప్రైవేటు దవాఖానలో చేరి చికిత్స పొందుతున్న మల్లాపూర్ డివిజన్‌కు చెందిన కార్మిక నాయకుడు మారుతీ రావును ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శనివారం పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్లను ఎమ్మెల్యే కోరారు. మారుతీ రావు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కాసం మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

నాచారం సావర్కర్‌నగర్‌లోని అయ్యప్పస్వామి ఆలయం వార్షికోత్సవం సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పురోహితులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు బండ శేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్‌శేఖర్, మల్లేష్‌యాదవ్, ముత్యంరెడ్డి, విఠల్ యాదవ్, కట్టబుచ్చన్నగౌడ్, భూపా ల్‌రెడ్డి, రామచందర్, రాజశేఖర్, మల్లికార్జున్, యూసుఫ్, శ్రీనివాస్‌గౌడ్, సంతోష్‌గౌడ్, బాలరాజ్, శ్రీనివాస్ లడ్డు, శివ, ఐలయ్య, మూర్తి, అయ్యప్పభక్తులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష

ఇంజినీరింగ్ అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి

మల్లాపూర్, డిసెంబర్ 28: మల్లాపూర్ డివిజన్ వార్డు కార్యాలయంలో శనివారం కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి ఇంజినీరింగ్ అధికారులతో కలిసి డివిజన్ అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. డివిజన్ పరిధిలోని కేఎల్‌రెడ్డినగర్, బ్రహ్మపురి కాలనీ, ఎస్వీనగర్, గోకుల్‌నగర్ బాబానగర్, కాలనీల్లో సీసీ రోడ్డు పనులు, అలాగే వివిధ కాలనీల్లో సివరేజీ, అన్నపూర్ణకాలనీ, గ్రీన్‌హిల్స్‌కాలనీ, మల్లికార్జుననగర్, నెహ్రూనగర్ బ్లాక్ 1,2 లలో కమ్యూనిటీ హాలు భవనం పనులకు సంబంధించి టెండర్ పనులు పూర్తి చేయాలని కార్పొరేటర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈ నాగేందర్, డీఈఈ రూప, ఏఈ స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

కాప్రా: నాచారం విలేజీ సీనియర్ సిటిజెన్స్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం 2025 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి నాయకుడు రాగిడి మోహన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఎస్‌వీబీఎస్‌భవనంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, ఎంవీ ప్రేమ్‌కుమార్, అధ్యక్షులు సాయిబాబా, ప్రధాన కార్యదర్శి వి.నాగేశ్వర్, ఎల్లేష్, జి.యాదగిరి, సత్యనారాయణ,పోచయ్య,ఆంజనేయులు, సావిత్రి, సువర్ణ, యాదయ్య,నాగరాజు పాల్గొన్నారు.

కాప్రా: డివిజన్ పరిధి శ్రీ శ్రీనివాస్ ఆఫీసర్స్‌కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం 2025 క్యాలెండర్‌ను అసోసియేషన్ అధ్యక్షులు ఏ.భాస్కర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుభాష్‌రెడ్డి, కమిటీ సలహాదారులు కృష్ణన్, ఠాగూర్, చంద్రమౌళి ఆవిష్కరించారు. కమిటీ ప్రతినిధులు, సభ్యులు ఆవిష్కరించారు.

కంప్రెషర్ వాహనాలు చోరీ

ఘట్‌కేసర్,డిసెంబర్28: పోచారం పోలీస్టేషన్ పరిధిలోని అన్నోజిగూడ లక్ష్మీనర్సింహకాలనీ నుంచి శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు కంప్రెషర్ వాహనాలను ఎత్తుకెళ్లారు. ఒక వాహనాన్ని ఇండ్లకు దూరంగా వదిలేసి వెళ్ళగా మరో వాహనాన్ని వరంగల్ రోడ్డు పక్కన వదిలేసి వెళ్లిపోయారు. మరో రెండు వాహనాలను దొంగలు ఎత్తుకెళ్లారు. అదే రాత్రి పోలీసులుకు బాధితులు సమాచారం అందించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. దొంగల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఆ ప్రాంతంలోని సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. త్వరలోనే దొంగలను పట్టుకుంటామని సీఐ తెలిపారు.

ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలి

పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎంపీ ఈటల రాజేందర్

శామీర్‌పేట, డిసెంబర్ 28:పారిశుధ్య కార్మికులు మున్సిపాలిటీలోని వార్డులు, కాలనీలను శుభ్రంగా ఉంచి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలి ఎంపీ ఈటల రాజేందర్ సూచించారు. తూంకుంట మున్సిపాలిటీలోని 80 మంది మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు శనివారం ఎంపీపీల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు చంద్రశేఖర్‌యాదవ్‌తో కలిసి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాజుయాదవ్, పాండు, నాయకులు పరమేశ్‌యాదవ్, మహేశ్‌యాదవ్, ప్రద్యుమ్న్‌యాదవ్, తిరుపతి, మానిక్యరెడ్డి, విక్రమ్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎదులాబాద్‌లో ఘనంగా ధనుర్మాస ఉత్సవాలు

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 28: శ్రీగోదా సమేత రంగానాయక స్వామికి అత్యంత ప్రీతికరమైన ధనుర్మాస ఉత్సవాలు ఎదులాబాద్‌లోని శ్రీరంగనాయక స్వామి ఆలయంలో ఘనంగా జరుగుతున్నాయి. ఎదులాబాద్ గ్రామంతో పాటు మర్రిపల్లిగూడ, ఎన్ఎఫ్‌సీనగర్, ఘట్‌కేసర్‌ల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మహిళలు అమ్మవారికి, స్వామి వారికి ఒడి బియ్యం పోసి ప్రత్యేక పూజలు జరిపారు.ఈ కార్యక్రమంలో వంశపారంపర్య ఆలయ ధర్మకర్తలతో పాటు నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరంగనాయక స్వామి ఆలయంలో ధనుర్మాస పూజలో పాల్గొన్న భక్తులు

భూగర్భ డ్రైనేజీ, తాగునీటి సరఫరాపై సమీక్ష

కాప్రా, డిసెంబర్ 28: నాచారం డివిజన్‌లో భూగర్భడ్రైనేజీ, తాగునీటి సరఫరా సమస్యల పరిష్కారం కోసం జలమండలి అధికారులు చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించాలని నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతిసాయిజెన్‌శేఖర్ సూచించారు. శనివారం జలమండలి అధికారులతో కార్పొరేటర్ సమావేశమై డివిజన్‌లో భూగర్భ డ్రైనేజీ, తాగునీటిసరఫరా సమస్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. సమస్యలున్న ప్రాంతాల్లో కొత్తగా భూగర్భడ్రైనేజీ పైపులైన్ల ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జలమండలి మేనేజర్ సిరాజ్‌ను కోరారు. నాలాల్లో పూడికతీసిన మట్టికుప్పలు తొలగించాలని మేనేజర్‌కు సూచించారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్‌శేఖర్, సీవరేజీ సూపర్‌వైజర్ రాకేష్ పాల్గొన్నారు.

అధికారులతో సమావేశమైన నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్

దుకాణాల్లో తనిఖీలు

ఘట్‌కేసర్,డిసెంబర్28: పోచారం మున్సిపాలిటీ పరిధిలోని పలు దుకాణాలను పోలీసులు శనివారం తనిఖీ నిర్వహించారు. సీఐ రాజు వర్మ ఆధ్వర్యంలో ఎస్ఐలు,సిబ్బంది పోలీస్టేషన్ పరిధిలోని పాన్,చిన్న డబ్బా, కిరాణా దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీసు ఉన్నతాధికారులు ఆదేశానుసారం నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తు జాగ్రత్తగా ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు సీఐ తెలిపారు.

పోచారం పోలీస్టేషన్ పరిధిలో కిరాణా దుకాణాలను తనిఖీ చేస్తున్న సీఐ రాజు వర్మ.

యువకుడి అదృశ్యం

జవహర్‌నగర్, డిసెంబర్ 28: యువకుడు అదృశ్యమయ్యాడు. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి మల్కారంలో చోటుచేసుకుంది. జవహర్‌నగర్ కార్పొరేషన్ చర్చి మల్కారంలో ఆలకుంట రాధ, ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులతో కలిసి నివసిస్తున్నారు. ఆమె చిన్న కుమారుడు ప్రకాష్(24) కూలీ పనులు చేస్తూ, అప్పులతో మానసిక ఒత్తిడికి లోనై ఈనెల 25న ఇంటి నుంచి బయకుట వెళ్లి ఇంత వరకు తిరిగి రాలేదు. దీంతో ప్రకాష్ ఆచూకీ కోసం చుట్టుపక్కల, బంధువుల వద్ద వెతికిన సమాచారం లభించలేదు. ఈ మేరకు కుటుంబసభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రకాష్ (ఫైల్)

విద్యార్థులు స్టార్టప్ కంపెనీలు స్థాపించాలి

పట్టాలను ప్రదానం చేస్తున్న హైదరాబాద్ యూనివర్సిటీ ప్రొఫెసర్ మేరీ జెస్సీకా, సీఎంఆర్ కార్యదర్శి గోపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ దేవదాస్ తదితరులు

మేడ్చల్, డిసెంబరు 28 : విద్యార్థులు స్టార్టప్ కంపెనీలో స్థాపించే స్థాయికి ఎదగాలని హైదరాబాద్ యూనివర్సిటీ ప్రొఫెసర్ మేరీ జెస్సికా అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయలోని సీఎంఆర్ ఎంబీఏ, ఎంటెక్ ఫార్మసీ, ఫార్మా డీ కళాశాలల స్నాతకోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి శ్రమించాలన్నారు. ఉన్నత విద్యను అభ్యసించి, ఉపాధి అవకాశాలను సృష్టించాలన్నారు. నూతన ఆలోచనలు ముందుకు వస్తే స్టార్టప్ కంపెనీలు పెట్టుకునేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నాయన్నారు. ఆ అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. సీఎంఆర్ విద్యా సంస్థల కార్యదర్శి చామకూర గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో రాణించాలంటే నేరుగా పరిశ్రమలో పని చేసే పరిజ్ఞానాన్ని విద్యార్థి స్థాయిలో అర్జించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ దిశగా తాము అన్ని అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానంలో విస్తృత స్థాయిలో మార్పులు వస్తున్న క్రమంలో ప్రతి రంగం సాంకేతిక పరిజ్ఞానంతో ప్రభావితం అవుతుందన్నారు. విద్యార్థులు భవిష్యత్ ఉన్నత శిఖరాలు అధిరోహించడంతో పాటు సమాజ హితం కోసం కొంత సమయం కేటాయించాలని సూచించారు

. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులు పట్టాలు, పతకాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సీఎంఆర్ సీఈవో అభినవ్ రెడ్డి, ప్రిన్సిపాల్ దేవదాస్, కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ కోటేశ్వర్‌రావు, అధ్యాపకులు జగ్గారెడ్డి, రాజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రామారావు, మధుసూదన్ రావు, డీన్‌లు, హెచ్‌వోడీలు, అధ్యాపకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కుష్ఠు రోగులకు మానవత్వంతో చేయూతనిద్దాం

జవహర్‌నగర్, డిసెంబర్ 28: కుష్ఠురోగులకు మానవత్వంతో చేయూతనిద్దామని గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థ అధ్యక్షుడు జాకోబ్ అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ మదర్‌థెరిస్సాకాలనీలో గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థ ఆధ్వర్యంతో కుష్ఠు రోగులకు శనివారం నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జాకోబ్ మాట్లాడుతూ సమాజంతో ప్రతి ఒక్కరూ పేదలకు తమ వంతు సహాయం చేయాలని కోరారు. గ్రేస్ సర్వీస్ సొసైటీ సహకారంతో సేవలు అందించడం అభినందనీయమని మదర్‌థెరిస్సా కాలనీ అధ్యక్షుడు బూడిద వెంకటేష్ అన్నారు. అనంతరం కుష్ఠురోగులు, వృద్ధులు, వితంతువులు 100 మందికి నిత్యావసర సరుకులు, దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎల్ఏపీ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు రమేష్, గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థ సిబ్బంది చంద్రశేఖర్, అనసూయ, గంగాధర్, సుజాత, రవి, శారద, మల్లయ్య పాల్గొన్నారు.

పేదలకు నిత్యావసర సరుకులు అందజేస్తున్న గ్రేస్ సంస్థ అధ్యక్షుడు జాకోబ్, డివిజన్ అధ్యక్షుడు వెంకటేష్

నేడు గట్టు మైసమ్మ తల్లి జాతరపై సమావేశం

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 28: ఘట్‌కేసర్ పట్టణంలోని గట్టు మైసమ్మ తల్లి జాతర జనవరిలో జరుగనున్నందున ఈనెల 29న నిర్వహించే సమావేశానికి ప్రతి ఒక్కరూ హాజరు కావాలని ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్య యాదవ్ కోరారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కార్యాలయంలో శనివారం ఆమె మాట్లాడుతూ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 11 గంటలకు ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కుల సంఘాల నాయకులు, యువజన సంఘాల ప్రతినిధులు హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో అమ్మవారి జాతర ఉత్సవాల నిర్వహణపై చర్చ ఉంటుందన్నారు.

IN THE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE, AT : ATHIBVELLI
I.A.No. 365 OF 2024
IN
O.S.No. 369 OF 2024
BETWEEN:
Sri Saka Ram, S/o. Agara Ram ...Petitioner/Plaintiff
AND
Sk. Jameel, S/o. Sk. Mohammad and others ...Respondents/Defendants
To
R1: 1. Sk. Jameel, S/o. Sk. Mohammad, Aged about 34 years, Occ: Business, R/o. H.No. 1-33/3, Sai Balaji Kaman Road, Mallampet Village, Medchal Dist.-500 090.
R2: 2. Videla Narendra Swamy, S/o. Gurivi Setty Videla, Aged about 35 years, Occ: Businees, R/o. H.No. 13-2-425/2, Kelam Srinivasa Rao Street, Macherla, Guntur, A.P-522 426.
...Respondents/Defendant's
NOTICE
Take notice that the above plaintiff has filed the above O.S. seeking declaration of title and also filed I.As. for interim Injunction against Defendants, it is stands posted on Dt. 24-01-2025 for Your appearance and calling any objection. That the Respondants No. 1 & 2, hereby summoned for filing of objections, may appear before the above Hon'ble Court in person or through an advocate duly instructed on your behalf, on 24-01-2025 at 10.30 a.m., otherwise the matter will be decided in your absence and basing on merits.
(By order of the Hon'ble Court, Athvelli, Medchal.)
Sd/- R.SATYANARAYANA SWAMY, Advocate
Plot No. 391, Ramisetty Residency,
Pragathinagar, Opp: JNTU, Kukatpally,
Hyderabad-90, **Cell: 9010264564, 8885728728.**
Place: Medchal, Date: 28-12-2024.

అగ్నిప్రమాదం..ఆస్తి నష్టం

కాప్రా, డిసెంబర్ 28: మూసి ఉన్న డెకరేషన్ షాపులో అగ్నిప్రమాదం జరిగిన ఘటన కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం..శ్రీనగర్‌కాలనీ, కాప్రా చౌరస్తా సమీపంలోని జైమాతా డెకరేషన్ షాపులో ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్‌తో శనివారం వేకువజామున మంటలు చెలరేగి అగ్ని ప్రమాదం సంభవించింది.స్థానికుల ఫిర్యాదుతో అగ్నిమాపక యంత్రం సంఘటనాస్థలానికి చేరుకోగా సిబ్బంది వెంటనే మంటలను ఆర్పివేశారు. షాపులో చెలరేగిన మంటల వల్ల దుకాణంలో సుమారు రూ.25 లక్షల విలువైన వస్తుసామగ్రి పూర్తిగా కాలిపోయి ఆస్తి నష్టం వాటిల్లిందని షాపు యజమాని మండల సుచిత్రకుమార్ కుషాయిగూడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ వెంకన్న కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఫామ్ హౌస్‌పై పోలీసుల దాడి

మద్యం, సౌండ్ సిస్టం స్వాధీనం, ముగ్గురి అరెస్టు

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 28: పోలీసుల అనుమతి లేకుండా ఫాం హౌస్‌ను అద్దెకు ఇచ్చి మద్యం తాగేందుకు ప్రోత్సహించిన ఫాం హౌస్ యజమానితో పాటు మరో ఇద్దరిపై కేసు నమోదు చేసిన సంఘటన ఘట్‌కేసర్ పోలీసు స్టేషన్ పరిధిలో శనివారం సాయంత్రం జరిగింది. ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ పి.పరశురాం తెలిపిన వివరాల ప్రకారం.. పోలీస్‌స్టేషన్ పరిధి ఎదులాబాద్ శివారు కొత్తగూడెం గ్రామ సమీపంలోని భవానీ ఫాం హౌస్‌లో శనివారం పూర్వవిద్యార్థుల సమ్మేళనం జరిగింది. ఫాం హౌస్‌లో జరిగిన కార్యక్రమం అనంతరం యువకులు మద్యం తాగుతున్నట్లు వచ్చిన సమాచారంతో పోలీసులు దాడి చేసి 24 బీరుబాటళ్లు, సౌండ్ సిస్టంను స్వాధీనం చేసుకున్నారు. విద్యార్థులకు మద్యం తాగేందుకు ఫాం హౌస్ యాజమాన్యం ప్రోత్సహించినందున యజమాని మహేష్‌సింగ్, మేనేజర్ బింగి శ్రీశైలం, ఆర్గనైజర్ వికాష్‌లపై కేసు నమోదు చేశారు. పోలీసుల అనుమతి లేకుండా మద్యం తాగడానికి ప్రోత్సహిస్తే కఠిన చర్యలు తప్పవని ఇన్‌స్పెక్టర్ పరశురాం హెచ్చరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

గంజాయి విక్రయిస్తున్న విద్యార్థి రిమాండ్

మణికంఠ

ఘట్‌కేసర్, డిసెంబర్ 28: గంజాయి విక్రయిస్తున్న విద్యార్థిని పోచారం పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటన శుక్రవారం రాత్రి జరిగింది. పోలీసుల కథనం ప్రకా రం.. పోచారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఇన్ఫోసిస్ పక్కన ఉన్న డబుల్ బెడ్‌రూం ఇండ్ల వద్ద కోలం మణికంఠ(21) గంజాయి విక్రయిస్తున్న ట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు అక్కడికి వెళ్లి ఆ విద్యార్థిని పట్టుకొని 1,260 గ్రాములు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అతడు మూసాపేట్‌లోని వైనవి కళాశాలలో హోటల్ మేనేజ్‌మెంట్ చదువుతున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

'అవయవదానంపై అపోహలు వద్దు'

అవయవ దానానికి ముందుకొచ్చిన రాఘవరెడ్డిని సన్మానిస్తున్న సదాశయ ఫౌండేషన్ సభ్యులు

మన్సూరాబాద్, డిసెంబర్ 28: లక్షలాది మంది అంధులకు చూపు ను ప్రసాదించడానికి, అవయవలేమి బాధితులకు పునర్జన్మ నివ్వడానికి ప్రజలు ముందుకు రావాలని సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి. శ్రవణ్‌కుమార్, జీవన్‌దాన్ సంస్థ ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. భానుచంద్ర కోరారు. మన్సూరాబాద్ డివిజన్ సహారాఎస్టేట్స్‌కాలనీలోని సీనియర్ సిటిజన్స్ భవనంలో శనివారం సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్ర, అవయవ, శరీర దానాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అవయవాల దానంపై అపోహలు చెందవద్దన్నారు. బ్రెయిన్‌డెడ్ అయి న వ్యక్తుల అవయవాలను దానం చేసేందుకు అనేక కుటుంబా లు ముందుకు వస్తున్నాయన్నారు. అనంతరం అవయవ దానానికి ముందు కు వచ్చిన విశ్రాంత కోర్డు ఉద్యోగి రాఘవరెడ్డిని ఫౌండేషన్ సభ్యులు ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. అదేవిధంగా బ్రెయిన్‌డెడ్ అయిన వ్యక్తి అవయవాలను దానం చేసిన కుటుంబసభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో వాసన్ ఐ బ్యాంకు మేనేజర్ ఏ. అరవింద్‌కుమార్, సహారాస్టేట్స్‌కాలనీ మెయింటెనెన్స్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ జానీ, ప్రధానకార్యదర్శి సుదర్శన్‌రెడ్డి, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జ్ఞానేశ్వర్, విశ్వనాథం, ప్రకాశ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఫ్యాషన్ టెక్నాలజీ పరీక్ష ఫలితాల రీవాల్యుయేషన్‌కు దరఖాస్తులు

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 28: ఓయూ పరిధిలోని బ్యాచ్‌లర్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ పరీక్ష ఫలితాల రీవాల్యుయేషన్‌కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు సెమిస్టర్ మెయిన్, బ్యాక్‌లాగ్ పరీక్ష ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. విద్యార్థులు తమ మార్కు మెమోలను మూడు వారాల తరువాత నుంచి సంబంధిత కళాశాలల్లో తీసుకోవాలని సూచించారు. ఈ ఫలితాలపై రీవాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్‌కు రూ.800 చొప్పున చెల్లించి ఈనెల 31వ తేదీలోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. రూ.200 అపరాధ రుసుముతో వచ్చే నెల 2వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జవాబు పత్రాల నకలు పొందగోరువారు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి ఈనెల 31లోగా తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఎంబీఏ కోర్సుల పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 28: ఓయూ పరిధిలోని ఎంబీఏ కోర్సుల పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబీఏ (సీబీసీఎస్), ఎంబీఏ (టెక్నాలజీ మేనేజ్‌మెంట్-డే), ఎంబీఏ 'టూరిజం అండ్ ట్రావెల్ మేనేజ్‌